# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మద్దు
- నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- మామడ మండలంలో విస్తృతంగా ప్రచారం

మామడ, నవంబర్ 23 : పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పరిమండల్, జయరాం తండా, జగదాంబతండా, న్యూలింగంపెల్లి, కొరిటికల్, మామడ, న్యూసాంగ్వీ, బండల్ ఖానాపూర్, పోతారం, అనంతపేట్, కమల్‌కోట్, జమ్లా నాయక్ తండా, ఆదర్శనగర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రికి మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ



కొరిటికల్‌లో రోడ్‌షోలో మాట్లాడుతున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. బీజేపికి ఓటు వేస్తే వృథా అవుతుందని, అభివృద్ధి చేసే నాయకులను గుర్తించి అమూల్యమైన ఓటును సరైన అభ్యర్థికి వేయాలన్నారు. నిర్మల్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరించారు. నిర్మల్‌కు తను మెడికల్ కళాశాలను మంజూరు చేయిస్తే, గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన మహేశ్వర్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనల కోసం ఇంజినీరింగ్ కళాశాలను హైదరాబాద్ తరలించారు. తను భూమి కబ్జా చేశానని బీజేపి అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఒక గుంట భూమి ఆక్రమించిన అని నిరూపించిన రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ విజయలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌కుమార్,డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ లింగారెడ్డి, మంత్రి సోదరుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, సర్పంచ్‌లు హన్మగౌడ్, ముత్యంరెడ్డి, జ్యోతి, రాజన్న, ఎంపీటీసీలు సౌజన్య, రాధ, నిర్మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు భూషన్‌రెడ్డి, మహేందర్, నవీన్‌రావు, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొరిటికల్‌లో రోడ్‌షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, గ్రామస్తులు

# కార్మిక క్షేత్రానికి గులాబీ బాస్

- నేడు మంచిర్యాలలో సీఎం కేసీఆర్ ‘ప్రజా ఆశీర్వాద సభ’
- బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ పర్యటన
- భారీ ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు

మంచిర్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ శుక్రవారం మంచిర్యాల జిల్లాకు రానున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో పర్యటించిన గులాబీ బాస్ నేడు మంచిర్యాలకు రానుండడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఎంపీ వెంకటేశ్ నేతకాని, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభుత్వ విప్ భానుప్రసాద్ కలెక్టరేట్ ముందున్న బహిరంగ సభ ప్రాంగణం, వేదిక పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అవసరమైన వాహనాలను సైతం పురమాయిస్తున్నారు. దాదాపు 50వేల మందిని సభకు తీసుకువచ్చేలా సిద్ధం చేస్తున్నారు. సభ మధ్యాహ్నం ఉన్న నేపథ్యంలో వచ్చే వారు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే వారి కోసం తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. ఒకవేళ ఎండతో ఇబ్బంది పడకుండా భారీ టెంట్లు వేస్తున్నారు. సీఎం రాక నేపథ్యంలో సభ ప్రాంగణం చుట్టూ పక్కల ప్రాంతాలు గులాబీ మయమైపోయాయి. భారీ ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు మంచిర్యాలకు చేరుకుంటారు. ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించిన అనంతరం తిరిగి అదే హెలికాప్టర్‌లో భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తారు. ఈ మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన జన సేన జిల్లా అధ్యక్షుడు

ఇచ్చోడ, నవంబర్ 23 : జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేందర్ నాయక్ గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కార్యనిర్వహణాధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని తెలిపారు. ఇంద్రవెల్లి నుంచి సిరికొండ మీదుగా ఖానాపూర్‌కి డబుల్ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థులు జాన్సన్ నాయక్, జాదవ్ అనిల్‌ను గెలిపించాలన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



నరేందర్ నాయక్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

# కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్

కడెం, నవంబర్ 23 : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని, ఆ పార్టీలు గతంలో ప్రజలకు చేసిందేమిలేద బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం కడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కరపత్రాలు విడుదల చేసిన ఇతర పార్టీల నాయకులు ఈ నెల 26వ తేదీన ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ వద్ద విడుదల చేసే కుట్రలను తిప్పికొడతామని అన్నారు. గతంలో మీరు చేసిన అవినీతి, అక్రమాలను కూడ మేము బయటపెడతామని, బీఆర్ఎస్ పార్టీ ముసుగులో రేఖానాయక్ చేసిన అవినీతి తెలిసే ఆమెకు అధిష్టానం టికెట్‌ను నిరాకరించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను తన సొంత అవసరాలకు వినియోగించుకొని గోదాముల నిర్మాణం చేసుకున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, భార్య ఎమ్మెల్యేగా పని చేసిన రాథోడ్ కుటుంబ అవినీతి నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని 40 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక వెనక్కి నెట్టిన వీరు ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిని ఆమె చేసింది శూన్యం. బీఆర్ఎస్ అధిష్టానం అందుకే ఇక్కడ అభ్యర్థిని మార్చిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని అన్నారు. వ్యక్తిగతంగా దోచుకొని సొంత పనులకు వాడుకున్నది, నిన్నటి వరకు ఎమ్మెల్యేగా ఉండి కేసీఆర్ చెప్పిన పనులు చేయించుకోలేక నియోజకవర్గాన్ని పూర్తిగా వెనక్కి నెట్టిన రేఖానాయక్ కాదా అని ప్రశ్నించారు. ఖానాపూర్ నియోజకవర్గ పక్క ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డిల నియోజకవర్గాలు ఎలా అభివృద్ధి చెందాయో, అదే ఖానాపూర్ విషయంలో ఎందుకు కాలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్ ముసుగులో 500 కోట్లతో, రూ. 100 కోట్లతో అమ్ముడు పోయిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాశనం చేసేందుకే అన్ని కుట్రలు అని, అలాంటి నాయకులను ఆ పార్టీ నేతలు నమ్మద్దని అన్నారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు వెంకటేశ్, కొప్పుల లచ్చన్న, స్టీఫెన్, కట్ట శ్యాంసుందర్, బాదేరావ్, జాడి నర్సయ్య, కలీం, సన్నీ, హాసీబ్, బొర్లకుంట రాజేశ్, ఒడ్నాల సతీశ్, కోటయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ ఎంపీ నిధులు ఎందుకు తీసుకురాలేదు

- రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి
- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఎదులాపురం: కేఆర్‌కే కాలనీలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 23 : కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోలేని అసమర్థ నాయకుడు బీజేపీ ఎంపీ సోయం బాపురావు అని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే, పిట్టలవాడ, కైలాస్‌నగర్‌లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ కాలనీలకు వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. 60ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజానీకానికి చేసిందేమి లేదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని వివరించారు. ఎంపీగా గెలిచిన తర్వాత ఏ అభివృద్ధి పనిని చేపట్టని స్థానిక బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. బీజేపీకి అభివృద్ధిపై ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. .కాంగ్రెస్ నేతల వైఖరిపై సైతం ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజుబాయి. ధమ్మపాల్ సంగీత, అర్చన రాంకుమార్, భరత్‌కుమార్, బీఆర్ఎస్ అధికార ప్రధినిధి గంగారెడ్డి, ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, సీనియర్ నాయకులు యూనిస్ అక్బానీ, దుర్గం శేఖర్, సలీంపాషా, ఆశన్న, దాసరి రమేశ్, నవాతే శ్రీనివాస్, చిన్న పటేల్ ,మున్నా తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు

## ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన కైలాస్‌నగర్ వాసులు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 23: ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న కైలాస్‌నగర్ వచ్చిన సందర్భంగా 38వ వార్డు కౌన్సిలర్ ఎల్మల్‌వార్ అర్చన రాంకుమార్‌తో పాటు స్థానిక పార్టీ నాయకులు దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, చిట్టి బాబు, సురేందర్ మౌర్య, సంతోష్, సాయి, నందు, మహిళలు కలిసి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం వార్డులో తిరుగుతూ ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తు రెండో నంబర్‌కు ఓటు వేయాలని గడపగడపకూ ప్రచారం చేశారు. భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.